పదిలో మెరిశారు..



మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఏజీఎం నాగిరెడ్డి తదితరులు



జె.శ్రీవాణి



వి.భవిష్యారెడ్డి



వెంకటసింధుజ



వెంకటలావణ్య



మస్తాన్‌బీ

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటి మెరిశారు.మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, యాజమాన్యం, తల్లిదండ్రులు అభినందించారు.

గౌతమ్ హైస్కూల్ విద్యార్థినికి 3వ ర్యాంక్

స్థానిక సాయికుటీర్ రోడ్డులోని గౌతమ్ హైస్కూల్ విద్యార్థులు జె.శ్రీవాణి 598 మార్కులు పొంది రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించారు. 590 మార్కులకుపైగా ఐదుగురు, 550 మార్కులకుపైగా 73 మంది, 500 మార్కులకుపైగా 111 మంది సాధించారు. కరస్పాండెంట్ సుధీర్, డైరెక్టర్ మునిస్వామినాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

జీవనజ్యోతి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

స్థానిక జీవన జ్యోతి హైస్కూల్ విద్యార్థులు వి.భవిష్యారెడ్డి 594, వెంకటసింధుజ 590, సాయిసుదీక్ష, కిశోర్ 584, లక్ష్మీ, ఆయేషా 582 మార్కులు సాధించారు. పాఠశాల వ్యవస్థాపకుడు గురుదేవ్ రామిరెడ్డి, కరస్పాండెంట్ అమరనాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

గీతాంజలి హైస్కూల్ విద్యార్థుల ఘనత

స్థానిక గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు మోపూరు వెంకటలావణ్య 591 మార్కులు సాధించారు. 43 మంది పరీక్షలు రాయగా, అందరూ ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల చైర్ పర్సన్ శ్రేయారెడ్డి, కరస్పాండెంట్ శివరామిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

రవీంద్ర హైస్కూల్ విద్యార్థులు..

స్థానిక రవీంద్ర హైస్కూల్ విద్యార్థులు కె.లక్ష్మీ ప్రసన్న, జి.నేహ 589, హరిణి 584, కార్తికేయ, సుజిత 583 మార్కులు సాధించారు. వ్యవస్థాపకుడు పల్లేటి ప్రభాకర్‌రెడ్డి, కరస్పాండెంట్ విష్ణుకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థులు భళా

స్థానిక శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థులు మగ్గురు 596, నలుగురు 595, 37 మంది 590 మార్కులు సాధించారు. ఏజీఎం నాగిరెడ్డి, కోఆర్డినేటర్ మురళీధర్, ప్రిన్సిపాళ్లు రహమతుల్లా, వినోద్‌కుమార్, హైందవి విద్యార్థులను అభినందించారు.

సరోజిని హైస్కూల్ విద్యార్థులు...

స్థానిక సరోజిని హైస్కూల్ విద్యార్థిని తరణి సుమ 578 మార్కులు సాధించింది. 500 మార్కులకుపైగా 19 మంది విద్యార్థులు సాధించారు. కరస్పాండెంట్ జయచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

స్కాలర్స్ హైస్కూల్ విద్యార్థులు భేష్

స్థానిక స్కాలర్స్ హైస్కూల్ విద్యార్థులు ఎం.ప్రణతి 595, వైష్ణవి ప్రధాన్ 586, లోక్‌నాథ్ 582, లాస్య 581, కార్తికేయ రెడ్డి 577, కావ్య సుధ, నవీన్‌కుమార్‌రెడ్డి 573 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. 13 మంది 550 మార్కులకుపైగా సాధించారు. కరస్పాండెంట్ బాల సుబ్బారెడ్డి, హెచ్‌ఎం రాజేంద్రకుమార్, ఇన్‌చార్జి జగన్నాథరెడ్డి, రాధా, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆదిత్య హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

స్థానిక ఆదిత్య హైస్కూల్ విద్యార్థులు ఆలమూరు మస్తాన్‌బీ 590 మార్కులు సాధించింది. కరస్పాండెంట్ మోహన్‌రావు, ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి, హెచ్‌ఎం మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

నారాయణ హైస్కూల్ విద్యార్థుల సత్తా

స్థానిక నారాయణ హైస్కూల్ విద్యార్థులు నవ్యశ్రీ, మహాలక్ష్మి 594 మార్కులు సాధించారు. ఎనిమిది మంది 590కి పైగా మార్కులు సాధించారు. వీరిని ఏజీఎం నజీర్ అహ్మద్, క్లస్టర్ ప్రిన్సిపల్ శివ, ప్రిన్సిపాళ్లు హుస్సేన్, భాను అభినందించారు.

ఎస్‌బీ మెమోరియల్ హైస్కూల్ విద్యార్థుల సత్తా

స్థానిక ఎస్‌బీ మెమోరియల్ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతిలో సత్తా చాటారు. అర్బాన్ 579 మార్కులు సాధించాడు. 500 మార్కులకుపైగా 9 మంది విద్యార్థులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ అహ్మద్ హుస్సేన్, ఉపాధ్యాయులు అభినందించారు.

పదిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

బద్వేలు అర్బన్ : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. అతికారిదక్షిత 591 మార్కులతో టాపర్‌గా నిలిచింది. తుడిమెల్లనాగశ్రీనిత్య 582 మార్కులు, పఠాన్‌తన్వీర్‌హుస్సేన్ 578 మార్కులు, షేక్‌ఇంతియాజ్ 573 మార్కులు, పెయ్యలగణేష్ 571 మార్కులు, ఊట్లశ్రీలక్ష్మి 569 మార్కులు, శ్రీలక్ష్మీప్రణతి 568 మార్కులు, కౌశిక 561 మార్కులు, జాహ్నవి 558 మార్కులు, అలేఖ్య 557 మార్కులు, సంజన 555 మార్కులు, చందు, గురుజశ్వంత్ 549 మార్కులు, స్వప్న 546 మార్కులతో టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. స్థానిక ఎస్సీ బాలికల వసతిగృహంలో మొత్తం 23 మంది పరీక్షలకు హాజరు కాగా 23 మంది ఉత్తీర్ణత సాధించి వంద శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు.

బి.కోడూరులో..

బి.కోడూరు : మండలంలోని గోవిందాయపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్.చైతన్య కుమార్ 546 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. ఆదిత్యారాంపేట జెడ్పీ హైస్కూల్‌లో 26 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 10 మంది ఉత్తీర్ణత సాధించారు. గోవిందాయపల్లె జెడ్పీ హైస్కూల్‌లో 17 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 9 మంది ఉత్తీర్ణత సాధించారు. బి.కోడూరు ప్రభుత్వ హైస్కూల్‌లో 36 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ పాఠశాలలో 32 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 27 మంది ఉత్తీర్ణత సాధించారు. సగిలేరు గురుకుల పాఠశాలలో 47 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 28 మంది ఉత్తీర్ణత సాధించారు.

కాశినాయనలో..

కాశినాయన : నరసాపురంలోని మోడల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బండిరామ్‌సాయివిఘ్నేష్ 593 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అలాగే మోడల్ పాఠశాలలో 79 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 59 మంది ఉత్తీర్ణులయ్యారు. వరికుంట్ల కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 38 మంది పరీక్షలు రాయగా 28 మంది, ఇటుగుల్లపాడు జెడ్పీ హైస్కూల్‌లో 17 మంది పరీక్షలు రాయగా 13 మంది, కోడిగుడ్లపాడు జెడ్పీ హైస్కూల్‌లో 29 మంది పరీక్షలు రాయగా 23 మంది, నరసాపురం జెడ్పీ హైస్కూల్‌లో 44 మంది పరీక్షలు రాయగా 18 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

పోరుమామిళ్ల : వెంగమాంబ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు హేమంత్‌రెడ్డి 592, కిరణ్ 583, శంకర్ 583, మహమ్మద్ అలీ 582, పావని 581, నరేష్‌కుమార్ 581 మార్కులు సాధించారన్నారు. 90 విద్యార్థులు పరీక్ష రాయగా 55 మందికి 500 పైగా మార్కులు వచ్చాయని పాఠశాల చైర్మన్ పుల్లపనాయుడు తెలిపారు.

మైదుకూరు : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మైదుకూరుకు ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంక్‌ను సాధించి పెట్టారు. పట్టణానికి చెందిన లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ విద్యార్థిని డి.శివనాగలక్ష్మి, శారదా హైస్కూల్ విద్యార్థి పీఎస్ సమీర్ 595 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి 4వ ర్యాంక్‌తోపాటు మండలంలో టాపర్లుగా నిలిచారు. మైదుకూరు మండలంలో 29 ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ హైస్కూళ్లకు చెందిన 1233 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 975 మంది పాస్ అయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో 62.43 శాతం, ప్రైవేటు పాఠశాలల్లో 93.62 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. మైదుకూరులోని కస్తూర్బా గాంధీ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, వనిపెంట జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాల 94.44 శాతం ఉత్తీర్ణత సాధించింది. పట్టణంలోని ప్రభుత్వ జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని ఎస్.చంద్రలేఖ 579 మార్కులు పొంది టాపర్‌గా నిలిచింది. స్థానిక సెయింట్ అల్ఫోన్స్ లిగోరి హైస్కూల్ విద్యార్థిని హమ్సీరా, శ్రీసాయి హైస్కూల్ విద్యార్థిని దీక్షిత, లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ విద్యార్థిని వెంకటకీర్తి 594 మార్కులతో మండలంలో రెండో స్థానం పొందారు. మండలంలోని జీవీ సత్రం శ్రీశివ చైతన్య హైస్కూల్ విద్యార్థి సృజన్, మార్నింగ్ స్టార్ హైస్కూల్ విద్యార్థి మహమ్మద్ రిహాన్ 593 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు.

ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల ప్రతిభ:

పది పరీక్షల్లో మండలంలోని గాయత్రి, విజేత, స్వామి వివేకానంద హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు తెలిపారు. కె.పూజిత శ్రావతి(గాయత్రి హైస్కూల్) 566 మార్కులు, టి.విష్ణువర్ధన్‌రెడ్డి(గాయత్రి) 565, ఏ.ధరణి(విజేత) 563 మార్కులు, బి.అర్షిత(వివేకానంద హైస్కూల్) 547 మార్కులు సాధించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు కల్చరల్: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. మండలంలో 21 ప్రభుత్వ, మున్సిపల్, జిల్లా పరిషత్, ఎయిడెడ్ హైస్కూళ్లు ఉండగా, పదో తరగతి పరీక్షలకు 1303 మంది హాజరయ్యారు. వీరిలో 862 మంది ఉత్తీర్ణత సాధించగా 441 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. 66.15 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. స్థానిక ఎస్‌పీసీఎస్ హైస్కూల్ విద్యార్థులు మహమ్మద్ సాధిక్ 588, ఎం.వీర తరుణ్ 583, హృదయ కిరణ్ 581 మార్కులు, వైఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్‌లో ఎల్.దివ్యశ్రీ, కె.స్నేహిత 584 మార్కులు, స్థానిక దొరసానిపల్లె జెడ్పీ హైస్కూల్ విద్యార్థి కె.స్పందన 587 మార్కులు, నడింపల్లె మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి ఎంవీ చరణ్ పదో తరగతిలో 584 మార్కులు సాధించారు.

నాణ్యమైన దిగుబడులు సాధించాలి

ప్రొద్దుటూరు : రైతులు తప్పనిసరిగా ఖర్చులు తగ్గించుకుని నాణ్యమైన దిగుబడులు సాధించాలని ఏడీఏ పి.సురేష్‌రెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం పొలంబడి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. ఏవో కె.శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ అథారిటీ జిల్లా ఇన్‌స్పెక్టర్ ఆకుల వంశీ ఆధ్వర్యంలో ఇండ్ గ్యాప్ పొలంబడి నిర్వహించి శనగ విత్తనాల నమూనాలు సేకరించామన్నారు. ల్యాబ్‌కు పంపి రసాయనాలు వాడలేదని ధ్రువీకరించిన తర్వాత రైతులకు స్కోప్ సర్టిఫికెట్ జారీ చేస్తారన్నారు. ఆ తర్వాత రైతులు తమ దిగుబడులు విక్రయించాలన్నారు. కార్యక్రమంలో చిట్టిబాబు, పి.పవన్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల వలన లాభాలు ఎన్నో

గోపవరం : భూసార పరీక్షలు చేయడం వలన రైతులకు లాభదాయకంగా ఉంటుందని బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజ తెలిపారు. బుధవారం రాచాయపేట రైతుసేవా కేంద్రం పరిధిలోని చెన్నవరం గ్రామంలో మట్టి నమూనాలను శాస్త్రీయంగా సేకరించి భూసార పరీక్షా కేంద్రం ఊటుకూరుకు పంపనున్నట్లు తెలిపారు. భూసార పరీక్షలు చేయడం వలన అవసరమైన ఎరువులను మాత్రమే వాడవచ్చని రైతులకు వివరించారు. అనంతరం రైతుసేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి రైతు రిజిస్ట్రేషన్, విశిష్ట గుర్తింపు సంఖ్య, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించారు. అనంతరం వేసవిలో సాగైన పెసర పంటను పరిశీలించి ఈ-పంట నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం పాలవెల్లువ గ్రామసభలో పాల్గొని పాడిరైతుల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఓబయ్య, సిబ్బంది జ్యోతి, సుధారాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుసేవా కేంద్రం తనిఖీ

అట్లూరు : బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేలు మండలం రాజుపాలెం రైతు సేవా కేంద్రాన్ని బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజ తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. పథకాల అమలు, పురోగతిని సమీక్షించారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉగ్ర దాడి అత్యంత హేయమైన చర్య

పోరుమామిళ్ల : జమ్ము-కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్యగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులను దారుణంగా కాల్చి చంపడం అమానుషీయ చర్యగా పేర్కొంటూ ఆయన విచారం వ్యక్తం చేశారు. సామాన్యులను, సైనికులను, పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారని ఆయన ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటై పిడికిళ్లతో ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలించి వేయాలన్నారు. మృతుల కుటుంబాలకు గోవిందరెడ్డి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. టెర్రరిస్టుల మారణకాండ పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఉగ్రవాదులపై ఉక్కుపాదం మోపాలి

పాకిస్తాన్ మొదటి నుండి తీవ్రవాదులు పెంచి పోషిస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. పర్యాటకులను మతం పేరుతో విడదీసి చంపడం, మీ మోడీతో చెప్పుకోండనటం చూస్తుంటే మరిన్ని దాడులు జరిగే అవకాశాలున్నాయన్నారు. ఉగ్రవాదులపై ఉక్కు పాదం మోపాలన్నారు. భారత్ అంటే ఇతర దేశాలు భయపడే స్థితి రావాలన్నారు. పాకిస్తాన్ కుట్రలకు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు.

సామాజిక ఆరోగ్యానికి టీకాలు అవసరం

మైదుకూరు : సామాజిక ఆరోగ్యానికి వ్యాధి నిరోధక టీకాలు ఎంతో అవసరమని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఉమామహేశ్వర్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మల్లేష్ అన్నారు. బుధవారం జీవీ సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తువ్వపల్లె హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు సక్రమంగా అందించాలన్నారు. ఇందువల్ల ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పించడమే కాకుండా సామాజిక ఆరోగ్యాన్ని కాపాడటానికి సహాయపడతామని పేర్కొన్నారు. గర్భిణులకు ఇచ్చే మాతా శిశు సంరక్షణ కార్డు తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఏ వ్యాక్సిన్ ఏ వ్యాధికి పనిచేస్తుందో వివరంగా తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుధా, ఎంపీహెచ్‌ఈఓ వెంకటరమణ, సీహెచ్‌ఓ మునిరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ నవనీతమ్మ, సీహెచ్‌ఓ ప్రియదర్శిని, ఏఎన్‌ఎం ఉమాదేవి పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

బద్వేలు అర్బన్ : స్థానిక మైదుకూరు రోడ్డులోని శ్రీవాసవి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీకార్యసిద్ధి వినాయకస్వామి ఆలయంలో మూడు రోజులుగా జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట, శిఖర కలశ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవంలో బుధవారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గిరినగర్ కాలనీలో కార్డన్ సెర్చ్

పోరుమామిళ్ల : గిరినగర్ కాలనీలో బుధవారం సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి, కలసపాడు ఎస్ఐ తిమోతి, సర్కిల్ సిబ్బందితో నిర్వహించిన కార్డన్ సెర్చ్‌లో 11 నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి సీజ్ చేశారు.

డాక్యుమెంట్ పోయినది

సింగనమల్ల రామయ్య తండ్రి Late సింగనమల్ల సుబ్బరాయుడు D.No9/270-A, శ్రీరాములపేట, ప్రొద్దుటూరు, కడప జిల్లా, 09/03/2025 వ తేది ఇంటి నుండి సుధా థియేటర్ సమీపంలోని జిరాక్స్ సెంటర్‌కు వెళుతుండగా ఒరిజినల్ డాక్యుమెంట్ (CHAMBAL FERTILIZERS and CHEMICALS Folio NO-E0034552 CERTIFICATE NO'S-335787-335796, DISTINCTIVE NUM BERS-61482907-61483906) పోయినది. దొరికిన వారు తెలుపగలరు.

సెల్ :7093754296

